కొంటెచూపుతో నీ కొంటెచూపుతో నా మనసు మెల్లగా చల్లగా దోచావే

చిన్నినవ్వుతో ఒక చిలిపినవ్వుతో ఏదో మాయ చేసి అంతలోనే మౌనమేలనే

కొంటెచూపుతో నీ కొంటెచూపుతో నా మనసు మెల్లగా చల్లగా దోచావే

చిన్నినవ్వుతో ఒక చిలిపినవ్వుతో ఏదో మాయ చేసి అంతలోనే మౌనమేలనే

మాట రాని మౌనం మనసే తెలిపే ఎద చాటుమాటు గానం కనులే కలిపే

ఈ వేళ కళ్ళు రాసే నీ కళ్ళు రాసే ఒక చిన్ని కవిత ప్రేమేనేమో

అది చదివినప్పుడు నా పెదవి చప్పుడు తొలిపాటే నాలో పలికినది

పగలే రేయైన యుగమే క్షణమైన కాలం నీతోటి కరగనీ

అందని జాబిల్లి అందిన ఈ వేళ ఇరువురి దూరాలు కరగనీ

ఒడిలో వాలాలనున్నది వద్దని సిగ్గాపుతున్నదీ తడబడు గుండెలలో మొమాటమిది

కొంటెచూపుతో నీ కొంటెచూపుతో నా మనసు మెల్లగా చల్లగా దోచావే

చిన్నినవ్వుతో ఒక చిలిపినవ్వుతో ఏదో మాయ చేసి అంతలోనే మౌనమేలనే

కళ్ళలో నిద్రించి కలలే ముద్రించి మదిలో దూరావు చిలిపిగా

నిన్నే ఆశించి నిన్నే శ్వాసించి నీవే నేనంటూ తెలుపగా

చూపులు నిన్నే పిలిచెనే నా ఊపిరి నీకై నిలిచెనే

చావుకు భయపడనే నువ్వుంటే చెంత కళ్ళు రాసే నీ కళ్ళు రాసే ఒక చిన్ని కవిత ప్రేమేనేమో

అది చదివినప్పుడు నా పెదవిచప్పుడు తొలిపాటే నాలో పలికినది

మాట రాని మౌనం మనసే తెలిపే ఎద చాటుమాటు గానం కనులే కలిపే ఈ వేళ

కంటిచూపుతో నీ కంటిచూపుతో నా మనసు మెల్లగా చల్లగా దోచావే

చిన్నినవ్వుతో ఒక చిలిపినవ్వుతో ఏదో మాయ చేసి అంతలోనే మౌనమేలనే

www.telugulyrics.org



Contributed By: Sai Prasad Muthoju